ఆఫీసుకు ఎగనామం పెట్టిన అప్పారావు ఆరోజు గుమ్మందగ్గర నిలబడి పోస్ట్‌మాన్ కోసం ఎదురు చూస్తున్నాడు రేపల్లెలో రాధ మాధవుడి కోసం వేచినట్లు.

అప్పారావు ఆత్మహత్య

మంత్రవాది మహేశ్వర్

ఆ వీధిలో ఎవరికీ ఉత్తరాలు రాకపోయినా, అప్పారావు కోసమైనా పోస్ట్‌మేన్ ఆ వీధికి రావల్సిందే. అలాగే ఆ రోజూ వచ్చి, ఎప్పటిలాగే ఓ కవరిచ్చాడు. కవరు విప్పి చూడగానే అప్పారావు ముఖం 'జీరోవాట్' బల్బులా అయిపోయింది. ఎందుకంటే తను పంపిన 'తిరిగొచ్చిన కథ' నిజంగానే తిరిగొచ్చేసింది. విసుగుతో లోపలికొచ్చి వాలు కుర్చీలో వాలిపోయాడు. 'ఎందుకు తన కథ వాళ్లకి నచ్చలేదు... ఏమిటి లోపం. తనెంతో కష్టపడి వ్రాశాడే...' ఆలోచనల్లో పడ్డాడు. ఆలోచనల్లోంచి మరో కథ వ్రాయడానికి కూర్చున్నాడు యింకు బాటిలు తీసుకుని, కాగితాలకట్ట వేసుకుని 'ఈసారి తన కథ ఎలాగైనా అచ్చులో చూసుకోవాలి' సంకల్పం తన బుజ్జిగాడు ఈసాకి కొనమన్నంత దృఢంగా వుంది. కొబ్బరికాయ కొట్టి మరీ కథ వ్రాయడం ప్రారంభించాడు. వ్రాయడం-పంపడం-తిరిగిరావడం. ప్రేమ-పెళ్లి-పిల్లలులా జరిగిపోతున్నాయి. 'అసలు తన కథలు ఆ పత్రికల వాళ్లు చదువుతున్నారా' అనుమానము, అసహ్యమూ చెట్టాపట్టాలేసుకుని లవర్స్‌లా వచ్చేశాయి.

పంపిన ప్రతి కథా అప్పారావుని విడిచి వుండలేకపోతోంది. ఆఫీసులో సర్వీసును మించిన అనుభవం పత్రికల్లు చదవడంలో సంపాదించేశాడు. 'ఈ మధ్య పత్రికలలో అన్నీ నవలలు వ్రాసేవారి కథలే కనిపిస్తున్నాయి! అందుకే నావి పడటంలేదు కాబోలు. అంటే నేనూ ఓ నవల గీసేస్తే?' మనసులో ప్రశ్నించుకున్నాడు ... వెంటనే పాత ట్రంకుపెట్టె తెరిచాడు. దాన్నిండా తన తిరిగొచ్చిన కథలు, రంగు రంగుల బొద్దింకలూ వున్నాయి. ఒకటొకటిగా తీసి (బొద్దింకల్ని కాదు కథల్ని...) ఏదో ఒకలా కలిపి నవలగా మార్చాలని నిర్ణయించుకున్నాడు. ఇంతలో బాత్రూమ్‌లో స్నానం చేస్తున్న భార్య వరలక్ష్మి పొయ్యిమీద పాలు చూడమనడం, అప్పారావు కొస్తున్న అయిడియాస్ వినబడకుండా చేసేశాయి. దాంతో, పాలు పొంగిపోయేసరికి వరలక్ష్మికి ఎక్కడలేని విసుగూ బయలుదేరింది. తన

ఋణం లభించును

తాకట్టు / తనఖా / కుదువ పెట్ట నవసరం లేకుండానే ఋణము లభించును.

పూర్తి వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:

SATNA SYNDICATE,
Bankers
Chandel Bhawan, Mukhyarganj
SATNA-485001, (M. P.)

దేవి పిల్స్ REGD

వాడండి! ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు

సులభమైన ఆరోగ్యమును పొందుటకు కలిగింపదు.

SEALED PACKING 7 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేక మైనది

చర్మ వైద్యులు మరియు సౌందర్యసలహాదారులచే ఆమోదించబడింది

అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని మీరు కలలుకనే ముఖ వర్చస్సు పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యం పై పై మెరుపు కలిగిస్తాయి ఉత్తేజపరుస్తుంది. చర్మపోషకం మరియు టానిక్, ఫ్లోరోజోన్ మొటిమలకు, మచ్చలకు, మచ్చలను నాశనం చేసి ఆరిపోయిన చర్మాన్ని కొత్తరూపం కలిపిస్తుంది.

ఫ్లోరోజోన్

కాన్సంట్రేటెడ్ క్రీమ్ & లోషన్

హైజనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్టు బాక్సు 1192, బొంబాయి 400 001
ప్రముఖ కెమిస్టుల & దుకాణాలలో లభిస్తుంది

National-259-Tel

అప్పారావూ ఆత్మహత్యా

కుండే కోపాన్ని కూడా విసుగుతో కాఫీలో చక్కెర కలిపినట్టు కలిపి, "ఏమ్వ డూ కథలే ... పాడు కథలు" అని గట్టిగా ఒత్తిపెట్టి పలికింది.

అప్పారావుకి మండిపోయింది పచ్చిమిరప కాయ కొరికినట్టు ఫీలై...,

"ఏమిటే నావి పాడుకథలా ... కాలం కలిసిరాక ఈ అప్పారావు అవస్థయిలా వుంది గానీ టపటపా నావో నాలుగు కథలు పడ్డాయంటే యింటిముందు సినిమా ప్రొడ్యూసర్సు లైనులో నిలబడతారే ఫ్యారిదానా" అన్నాడు.

"ఆఁ ఆశకేం తక్కువలేదు."

వరలక్ష్మి వయ్యారంగా అన్నా అప్పారావుకి అందం కనిపించలేదు

"ఆశకాదే నా కష్టానికి ఫలితం, నా తెలివికి నిదర్శనం. అంతెందుకు యిప్పుడు నే వ్రాస్తున్న నవలపడనీ, అదలావుంచు నిన్న నే పంపిన కథ పడనీ. యిగో నీకో చీర కొనిస్తా" ఆశ చూపించాడు తనని ఆకాశానికి ఎత్తలేకపోయినా, కొద్దిగానైనా పొగడాలని.

"ఆఁ ఏడిసినట్టే వుంది మా అమ్మగారూ వాళ్ళు బట్టలు పెట్టారు కనుక సరిపోయింది. మీ కథ పడంతో నా బట్టలు ముడెడితే పిగ్గుపడి యింట్లోనే పడి చావాల్సొచ్చేది."

వరలక్ష్మి మాటలు అప్పారావు ఓర్పుకి పరీక్షగా నిలుస్తున్నాయి.

"అంటే నా కథలు పడవంటావు. నన్ను అవమాన పరుస్తున్నావు... నేనేం అనుకోటం లేదు. కానీ నాలోని రచయితను అవమాన పరచటమే నాకు ఒళ్ళు మండి పోతోంది అయినా మొదట్నుంచీ భర్తను ఎంకరేజ్ చేయాల్సిందిపోయి డిస్కరేజ్ చేస్తావా. నా రచనలంటే నీకు మొదట్నుంచీ చిన్న చూపే"— బాగా మార్కులొచ్చిన విద్యార్థి రిజర్వేషన్‌లో ఎవడో చవట తనకి కాకుండా సీటు కొట్టేసినపుడు కలిగేలాంటి బాధతో అనేశాడు.

ఆ రోజున కొన్నవారపత్రికను తిరగేస్తున్నాడు... ఒక్కొక్క కథను చూస్తుంటే అప్పారావు కళ్ళు నీళ్ళల్లో వున్నాయో, కళ్ళల్లో నీళ్ళున్నాయో తెలియటం లేదు.

ఉత్తరాల శీర్షికలో ముందు సంచికలోని

సమాధికి సమాధి

"స స్య శ్రీ"

— ఇవేమిటీ వింత భయాలు ?
తాజ్‌మహల్‌కి సోకిందట స్ఫోటకం
రాజకీయ కాలుష్య కర్కాటకం!
— ఇవేమిటి అపస్వరాలు ?
అమరప్రేమ దేవళంపై
అమ్ల వర్షపాతం;
భరత పక్షిగళంలో చరమ 'హంస గీతం'!
— అవేమిటా రంగుల నీడలు ?
మధురానగరి శాపానికి
మసిబారుతున్న మణిదీపం;
శిల్పసుందర స్వప్నానికి
సల్ఫర్ డయాక్సైడ్ ధూపం!
— ఏనాటికి పోతావీ రాత్రి ?
విషమ రాజకీయాల
విషవలయాల ఉరినుండి
వివేకానికీ, విజ్ఞానానికీ విలువలుగలదరికి!

(ప్రశ్నలు మాత్రం 'శ్రీశ్రీ' వి.)

రచనలపై అభిప్రాయాల్ని చూస్తూ చటుక్కున ఆగిపోయాడు "మందు రాంబాబు గారు వ్రాసిన 'గజులు' కథ నాకు చాలా నచ్చింది. కాని ఆయన చివరలో ప్రేమికులు కలుసుకున్నట్లు చేస్తే పరిపూర్ణత లభించేది కొన్ని కొన్ని సందర్భాలు చదువుతుంటే కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఇలు వంటివే మంచి కథలు వేయండి... రచయితకు కృతజ్ఞతలు"— క్రింది తన భార్య వరలక్ష్మి పేరుంది... ఇదేమిటి యిదిలా వ్రాయటం ఎప్పట్నుంచి కొంపదీసి తనకు తెలియకుండా కథలు కూడా వ్రాసేస్తోందా పడితే... అమ్మో అలా జరిగితే తనలోని రచయిత...? తనిన్నాళ్ళనుంచీ వ్రాస్తుంటే పడకుండా, తన పెళ్ళానివి పడితే చులకనైపోడూ... నో... అలా కానడానికి వీల్లేదు. "మొక్కై వుండగానే వంచేయాలి. వుత్తరాలకు మించి ఎదగనివ్వకూడదు దీన్ని..." నిర్ణయించేసుకున్నాడు కులమతాల పేరుతో తెలివితేటల్ని అణచేస్తున్నట్లు.

"ఏమేవ్..." పిలవడంకాదది అరిచాడు. ఆ అరుపుకి గోడమీద వాలిన పిట్టలు భయపడి ఎగిరిపోయాయి. ఇంటెనాళ్ళబ్బాయి

(39 వ పేజీ చూడండి)

బలహీనత

శారీరకంగా బలం లేకపోవడం బలహీనత అని అందరమూ అనుకొంటాము. అంతకంటె మానసికమైన బలహీనతయే పెద్ద బలహీనత. వాస్తవమైన బలహీనత అదే అని చెప్పవచ్చు. కొందరు వ్యక్తులు దుర్బలులైనా ఉన్నా మనో ధైర్యం వల్ల సాహసం వల్ల గొప్ప బలవంతులకు కూడా సాధ్యంకాని కార్యాలు సాధించగలుగుతారు. ఎంతో బలవంతులై, ఎలాటి కార్యాన్నయినా సాధించగలిగే సామర్థ్యం ఉన్నా కొందరికి పిరికితనం ఉంటుంది. అది బలహీనతయే! అట్టి బలవంతుడు ఎలాటి కార్యాన్నీ సాధించలేడు. కొందరు బలశాలులకు పిరికి తనం లేకపోవచ్చు అట్టి వారి హృదయం మెత్తగా ఉండడమూ బలహీనతయే. మెత్తదనంవల్ల పేరు పలిష్ఠులు దెబ్బతింటాయని పెద్దలు చెప్పి ఉన్నారు.

"అంకాది రోపిత మృగ
శ్చంద్రమా మృగలాంఛనః,
కేసరీ నిష్ఠుగక్షిప్త
మృగయూథో మృగాధిపః,"

అభిమానించి, ముద్దుచేసి లేడిని తొడ మీద కూర్చోబెట్టుకొన్న చంద్రుడు 'మృగలాంఛనుడు' అని చెడ్డ పేరు తెచ్చుకున్నాడు.



అది అతనికి దోషరూపమైన కళంకం అయింది. అడవిలోని మృగాలనన్నింటినీ చీల్చి చెండాడుతూ భయంకరంగా ఉండే సింహం "మృగాధిపతి" అని ప్రశంసను పొందింది అందువల్ల మెత్తదనంపనికిరాదు. అది బలహీనత అవుతుంది. "మెత్తని వాణ్ణి చూస్తే మొత్తబుద్ధి" అని సామెత ఉన్నదికదా!

అయితే, అందరియెడలను కఠినంగా ఉండాలని అనుకోకూడదు. అతి మెత్తదనం వల్ల ప్రజలకు లోకువ అయిపోయే అవకాశం ఉన్నది. కాబట్టి దానికి చోటివ్వకూడదు. బలహీనతను స్ఫురింపజేసే సాత్త్వికభావం ఉన్నా గాంభీర్యాన్ని విడిచిపెట్టకూడదు. ఈ విషయాన్ని వివరిస్తూ శ్రీరామకృష్ణ పరమహంస చెప్పిన ఒక చిన్న కథ ఉన్నది. ఒక యోగి ఉపదేశం వల్ల ఒక సర్పం శాంతమూర్తియై ఉన్నదట! దారిని పోయే వాళ్ళు దాని శాంతి స్వభావాన్నిచూచి పెక్కువిధాల హింసించేవారట! మరొకసారి ఆ యోగి వచ్చి దానినిచూచి, దాని దీనత్వానికి కారణం అడిగి, సంగతి తెలుసుకున్నాడట! అతడు "ఇతరులను కరవవద్దనీ, శాంతంగా ఉండవలెననీ చెప్పియున్నాను కాని, పడగ యెత్తి బుసకొట్టవద్దని చెప్పలేదే! బలహీనత అని ప్రజలకు తోస్తే, అది మనకు బాధనే కలిగిస్తుంది" అని అన్నాడట!

మూర్ఖతమైన స్వభావం మానవుని బలహీనతనే వెల్లడి చేస్తుంది. అది లోకువకు కారణం.

కిటికీలోంచి ఓసారి చూసి తుర్రుమన్నాడు. చారుకి పోపు పెడుతున్న వరలక్ష్మి గరిటెను జారవిడిచి పరుగెత్తుకొచ్చింది...

"... నెమ్మదిగా పిలవలేరూ. కొంప అంటుకున్నట్టు ఏమిటా కేకలు" అంటూ.

"నేనొకటి అడుగుతాను...జాగ్రత్తగా విని ఆలోచించి మరీ సమాధానం చెప్పు."

"ఇదేమిటి రచనలతోబాటు 'లా' కూడా ప్రాక్టీసు చేస్తున్నారా" కోపం— కాదంటా వెటకారం.

"హేళనగా వుందేమిటే నీకు ... విను. ఓ భార్యా భర్తా యిద్దరు పిల్లలుగల ఓ స్మాల్ స్కేల్ సంసారంలో భర్త రచయిత. మామూలు ఆల్టాటప్పా రచయిత కాదు. గొప్ప రచయిత. కాని. అదృష్టం బావుండక అతను వ్రాసిందేదీ అచ్చుకు నోచుకోలేదు. ఇక భార్య విసుక్కోవడమేకాని ఏ విధమైన చేయూతనీ యివ్వలేదు. సరికదా ఆదోరకమైన ఏవగింపు, యిటువంటివేమీ

అప్పారావూ ఆత్మహత్యా

(14వ పేజీ తరువాయి)

యిష్టం లేనట్టు. కానీ ఆవిడే మరో రచయితనభినందిస్తూ పత్రికకు ఉత్తరాలు. ఏమిటి సంబంధం...? అప్పుడా భర్త ఏం చేయాలి?"

"చాలా బావుంది...తర్వాత ఏం చేద్దామనుకుంటున్నారు. కద ముగింపును చేరుకోలేదా. ఈ సారి కొత్త పత్రికకి పంపండి. వేసుకోవచ్చు."

"ఏమే తల తిరుగుతుందేమిటే...యిది నీ భాగవతమే"

"ఓహో.. అంటే జరుగుతున్న కథ. అందులో నన్నూ వుద్దేశించి వ్రాసిందన్నమాట. అలా వ్రాయటం తప్పుకాదుటండీ" చిత్రంగా అడిగింది.

"ఏం పిచ్చిగానీ పట్టిందేమిటే. యిది చూడు" అంటూ పత్రిక ముఖం మీదికి విసిరికొట్టాడు.

తను వ్రాసింది చూసింది. "ఏముందిందులో నే వ్రాసిన ఉత్తరం" నవ్వింది.

"నువ్వు వ్రాసిందే సంబరపడిపోనక్కరలేదు. భర్తను అవమానపరచడానికి, అతనిలోని కళాతృష్ణను చంపేయడానికి" ఆవేశం ప్రతిధ్వనించింది.

"నాకు తెలియకడుగుతాను. మీరెందుకసలు అలా పీకౌతారు. మిమ్మల్ని ఎప్పుడు డిస్కరేజ్ చేయలేదు. 'యిలా వ్రాస్తే బావుంటుంది' అని సలహా యిస్తే, "ఏడ పెవురే బోడి సలహా" అంటారు. 'యిలా వ్రాయండని ఛీప్ చబితే' "నువ్వుచెప్పింది వ్రాస్తే ఇక నా గొప్పతనమేమి"టంటారు. అందుకే మీ గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశాను." వున్నది వున్నట్టు చెప్పింది.

"మానేసి ఆ శ్రద్ధ మరొకడిమీద చూపిస్తున్నావన్నమాట."

"అక్కడే పొరబడుతున్నారు. మరొకడి మీద కాదు... మరొకరి రచన మీద."

"ఏదైనా ఒకటే"

"ఎలా అవుతుంది ... యిన్ని కథలు వ్రాస్తారు. ఈ మాత్రం ఆలోచన లేకపోతే ఎలాగండీ."

అప్పారావుకి మండిపోయింది.

"మాటకి మాట బాగా అప్పజెప్తావు. సినిమాలెక్కువ ఏమిటి"

"ఆం మీరు ఈ పదేళ్ళ కాపురంలో చూపించిన నాలుగు సినిమాలూ చూపి ... చిచి ఆ కథల మీద చూపించే శ్రద్ధలో కొంతైనా నామీద చూపిస్తే నే సుఖపడే దాన్ని."

"అంటే యిప్పుడు కష్టపడుతున్నావంటావు ... నాదగ్గర అంతకష్టపడి ఏం వుండక్కర్లేదు ... గెటౌట్. మీ అమ్మ దగ్గరికి పో మళ్ళీ నా కథ పడ్డాకే నిన్ను తీసుకొచ్చేది-" ఖచ్చితంగా చెప్పేశాడు.

బ్రతిమాలుకున్నా వినలేదు ... చివరగా పిల్లల్ని ఎత్తుకుని వెడుతూ "కాస్త ఆలోచించండి" అంది బాధగా.

"ఆలోచనా జ్ఞానం లేదని నువ్వే అన్నావుగా" మొండిగా మొండెంలేని మాటన్నాడు.

వెళ్ళిపోతూ అంది వరలక్ష్మి, "ఏమండీ ఒక్క విషయం గుర్తుంచుకోండి. రచనలు చేసేటప్పుడు నావే బావున్నాయి అనే అహాన్ని చంపుకోవాలి. కథ పడాలి అన్న ఉద్దేశ్యం కన్నా బాగా వ్రాయాలి అన్న



అప్పారావూ ఆత్మహత్యా

పట్టుదలే అవసరం.. సిరా తడి ఆరకముందే రచనలు పంపడం మంచిది కాదు" చెప్పాల్సినవి చెప్పేసి పిల్లల్ని తీసుకుని వెళ్ళిపోయిందీ.

వరలక్ష్మి అప్పారావుతో ఏం తీసిపోదు. చదువులో అప్పారావు గ్రాడ్యుయేషన్ చేశాడు. వరం చదువులో ఇంటరు. జీవితంలో యిద్దరు పిల్లలతోటి పులుస్టాపు పెట్టేసింది. వచ్చిన వుద్యోగాల్ని కూడా భర్త వద్దనేసరికి మానేసింది. తను మాట్లాడే ప్రతిమాటా భర్త తీసిపారేయడంతో 'కోపం' కట్టలు తెంచుకుంది. అప్పారావు కథలు వ్రాస్తాడన్న మాటేగానీ బాహ్యప్రపంచం గురించి వరానికి తెలిసిన దాంట్లో సగం కూడా తెలియదు నిజానికి.

వరలక్ష్మి వెళ్ళిపోయింది. మూడు రోజుల తరువాత వుత్తరం వచ్చింది. 'ఎలా వున్నారు...హోటల్ భోజనం చేయకండి. ఆరోగ్యం దెబ్బతింటుంది. పిల్లలు అస్తమానం 'నాన్నా నాన్నా' అంటున్నారు. చాకలి బట్టలు తీసికెళ్ళాడు. తెచ్చాడా... వెంటనే జవాబు వ్రాస్తారు కదూ' ఎంతో ప్రేమతో వ్రాసిన ఆ వుత్తరంలో రచనల విషయం వ్రాసిందా...? అందుకే అప్పారావు ఆ వుత్తరం తనని వెక్కిరిస్తున్నట్లు అపోహపడ్డాడు. వ్రాస్తే ఏం తప్పుగా భావిస్తాడోనని వరలక్ష్మి వ్రాయలేదు. వ్రాయలేదనేదే తప్పుగా తీసుకున్నాడు అప్పారావు.

ఆఫీసరు శలవు పెట్టాడు. దాంతో, తను సంతకం మాత్రం పెట్టి వచ్చేశాడు. మధ్యాహ్నం పోస్ట్‌మాన్ కేక విని వీధి గుమ్మంలోకి పరిగెత్తుకొచ్చాడు. ప్రతిసారి కవరందించే పోస్ట్‌మాన్ ఈసారి వెరైటీ చూపించాడు... ఈసారి కార్డిచ్చాడు. ఎర్త్ పిక్చర్ చూపినట్లు ఫీలయ్యాడు... పత్రిక నుంచి. మీరు పంపిన 'మబ్బులు తొలిగాయి' కథానిక ప్రచురణకు స్వీకరించామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. వీలునుబట్టి ప్రచురిస్తాం. దీనిపై ఎటువంటి వుత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు —యిట్లు సంపాదకుడు.

మబ్బులు తొలిగడం... యిదెప్పుడు వ్రాశానబ్బా. చిత్రంగా వుందే పొరపాటున నే పంపిన కథేదైనా పేరుగానీ మార్చలేదు కదా... అది వ్రాయాలిగా మరి. కథపడుతున్నందుకు సంతోషంగానే వుంది... ఏదో ధ్యాసగా వుండి కార్డును అలా వెనక్కి తిప్పాడు. అది తన కథకాదు... వరలక్ష్మిది. కోపంతో విసిరిన కార్డు క్రింద పడలేదు... మంచంమీద పడింది.

తనని యిన్సల్ట్ చేయడానికే వరలక్ష్మి ఈపని చేసింది మాటవరసకైనా తనతో చెప్పిందా... భర్తనే విలువ నిచ్చిందా. అందుకే తనకి కోపం. ఆలోచిస్తూ వుండగానే నిద్ర పట్టేసింది 'తన కథలన్నీ వెనక్కొస్తున్నట్లు... పోస్ట్‌మాన్ విసుక్కుంటున్నట్లూ, వరలక్ష్మి వరుసగ పడి పెద్ద రచయిత్రి అయినట్లూ... నువ్వు రచయిత వవుతాననుకుంటే కథ అడ్డం తిరిగిందే స్నేహితులన్నట్లూ' చేదైన కల వద్దంటున్నా వచ్చి అప్పారావుని మరింత కంగారు పెట్టేసింది.

ఇప్పుడు అప్పారావుకి జీవితంమీద విరక్తి కలిగింది. విరిగిన చెయ్యి పట్టుకొని పాట పాడలేదు... టేబుల్ మీద సీక్రెట్ బాక్స్ దగ్గరికి వెళ్ళాడు తాగుదామని. అందులో సీసా లేకుండా పోలేదు... 'ఎందుకీ బ్రతుకు... ఆత్మహత్య శరణ్యం' తన భార్య మరో కథ వ్రాయకముందే తను చావాలి. లేకపోతే మరింత అవమానానికి లోను కావల్సి వుంటుంది. ఆ విషయమే తన బెస్ట్ ఫ్రెండ్ రమణతో అంటే "ధరా. సిగ్గులేదు" అన్నాడు. ఆ సమయంలో తన దగ్గర జేబు రుమాలు ఉండబట్టి సరిపోయింది.

తను వ్రాసిన యింకో కథ కూడా తిరి

గొవ్వేసిం తర్వాత ఆత్మహత్య తప్పదనుకున్నాడు... ఎలా చేసుకోవాలి. రోడ్డుమీద పోతున్న కారుక్రింద పడితే సరి. కేసు యితరులమీదికి రాకుండా జేబులో ఓ చీటీ. తరువాత అది చూసి ఎవరు నవ్వితేమాత్రం తనకేం?... తనుండడుగా...

ఉదయం పది గంటల సమయంలో మెయిన్‌రోడ్ మీద వేగంగా వస్తున్న కారు ముందు కురికాడు. "ఏం చావాలని వుందా. నిరుద్యోగివా. వెనుకబడిన తరగతి వాడివి కాలేదనా. ఇలా మా కార్ల క్రింద పడి చావాలనుకుంటే నువ్వు చచ్చినా, చావక పోయినా కేసు పీక్కోలేక మేం చావాలి. చావడానికి యింకా చాలా మార్గాలున్నాయి" కష్టం మీదకారు నాపిన వ్యక్తి కారు దిగి ముఖం వాచేటట్లు చివాట్లెట్టేశాడు. తలకాయ వంచుకుని వెళ్ళి పోయాడు.

ఎదురింటి సరోజతో అక్రమ సంబంధమున్నట్లు నటిస్తే... అందుకు కారణం లేకపోలేదు. సరోజా, శివరావులు కొత్తగా పెళ్ళయినవారు. సరోజకేసి ఎవరైనా కన్నెత్తి చూసినా ఆ రోజు యుద్ధమే... మొన్ననే ఎవడో కాలేజీ స్టూడెంట్ అటుగా వెడుతూ గుమ్మంలో నిలబడిన సరోజకేసి చూడటం, కన్ను కొట్టడం లాంటి దేదో చేసేయడంతో, కనిపెట్టిన అతగాడు వాడి దవడల్లో మార్చు తేవడమే కాకుండా కుంటేట్లు చేసి భార్యకు వార్నింగిచ్చేశాడు "గుమ్మంలో నిలబడద్దని"– ఇక యిప్పుడు తను కనుక వెళ్ళి బలవంతం చేస్తున్నట్లు నటిస్తే వాడొచ్చి చంపేయడం ఖాయం. ఆ విధంగా ఛస్తే సరి అని డిసైడ్ చేసేసుకున్నాడు.

గుండె దడదడలాడివా, తలుపు టకటకలాడించాడు. సరోజ తలుపు తీసింది. అంతే కాదు. ఎందుకు, ఏమిటి అనే ప్రశ్న వేయకుండా, ఓ బ్రాడ్ స్మైల్ పడేసి తలుపు గడియ వేసేసింది. అప్పారావంటే సరోజకి ఎంతో యిష్టం. అది కాకుండా ఎప్పుడూ పక్కని క్రాపులో వుండే అప్పారావు భార్యా బిడ్డలు లేక ఒంటరిగా వున్నాడు కాబట్టి ఎలాగైనా తనే చొరవచేసుకుని మాట్లాడాలనుకుంది. ఈ విషయం భర్తకు తెలిస్తే... భయపడి వూరుకుంది.

అర్థంకాని చూపులు కొన్నింటిని అటుయిటూ విసిరేశాడు.

"భయపడతారెందుకు. ఆయన ఈ రాత్రి రారులెండి. ఊరెళ్ళారు" అంది అసభ్యంగా ప్రవర్తిస్తూ...'ఇదేమిటి ఖర్మ. నే ననుకున్న దొకటి జరుగుతున్న దొకటి. బలవంతం చేద్దామని వెళ్ళి, శీలం పాడు చేసుకుని రానుకదా...' అనుకుంటూ విదిలించుకుని కంగారు కంగారుగా యింట్లో కొచ్చి తలుపేసుకున్నాడు.

చావడానికి కూడా అదృష్టం వుండాలేమో .. లేకపోతే ఏమిటిది. తను చేసే ప్రతి ప్రయత్నం విఫలమౌతోంది

ఈసారి అప్పారావుకి వురి తీసుకోవాలనే 'ఆలోచన' డాట్‌సన్‌లో వచ్చినా తిథి–వార– నక్షత్రాలు చూశాడు.

ఒ. కే. అనుకుని, అటకమీద దుమ్ము పట్టివున్న చంటాడి ఉయ్యాలత్రాడును దులిపి, దూలానికి వేసి, క్రింద ఓ స్టూలేసుకుని సిద్ధమయ్యాడు... భార్యా బిడ్డల్ని ఓసారి తలుచుకున్నాడు. అదేమిటో ఛట్టామనుకుంటున్నప్పుడల్లా వారిమీద ప్రేమ

లైట్ రూఫ్



ఆస్పాల్టు రేకులు

కోళ్ళ ఫారములకొక ప్రత్యేకత
మన్నికలో పేరెన్నిక గన్నవి.

విదేశసాంకేతిక సహకారముతో తయారగుచున్నవి. విదేశములకుగూడా ఎగుమతి అగుచున్నవి

ఉత్పత్తిదారులు :
లైట్‌రూఫింగ్స్ లిమిటెడ్,
226-లాయడ్సురోడ్, మద్రాసు–600086
ఫోను నెం. 810725/6/7

హోల్ డిస్ట్రిబ్యూటర్సు :
(ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రములకు)
బాలాజీ & కంపెని
పెద్దిభొట్లవారివీధి, గవర్నరుపేట, విజయవాడ-2,
ఫోను నెం. 74979 & 72484.

అధికమవుతోంది. అయినా తన ప్రయత్నం మాత్రం విరమించదలుచుకోలేదు. గోడకుండే భగత్‌సింగ్ క్యాలెండరు "పిరికివాడా.. బ్రతికి సాధించరా" అంటున్నట్లుగా వుంది, గాలికెగురుతున్న కారణంగా.

"ఆఁ మీరంతా అలాగే అంటారు...నా బాధ మీకేం తెలుస్తుంది" తన నిర్ణయానికే ఓటేసుకున్నాడు.

త్రాడులో మెడకాయ దూర్చగానే తలుపు తట్టిన శబ్దం... పోస్ట్‌మానేమో. శుభవార్త తెచ్చాడేమో... కాకపోతే ఎలాగో మళ్ళీ యిదే... మనచేతుల్లో వున్నదేగా అనుకుని తలుపు తీశాడు.

అద్దె అడగడానికని యింటాయన వచ్చేశాడు లోపలికి.

"ఏమిటండీ ఆ త్రాడు ... అదీనూ" నిముషంలో నిజం కనిపెట్టేశాడు.

"అద్దె అవసరం లేదులెండి" అన్నాడు పర్సులోంచి తీసి వందనిస్తున్న అప్పారావుతో.

"అదేమిటండీ" తెల్ల–ముఖం వేసి.

"అవును మీరింకా వుంటే తీసుకుంటాం. వుండరుగా. అడ్వాన్స్ ఎలాగూ వుంది."

"ఏమిటండీ మీరంటున్నది ... అర్థం కావటంలేదు."

"మీ సంగతి నాకర్థం కావటంలేదు... ఏమిటది...చావడానికి నా కొంపే దొరికిందా ... ఈ యింట్లో చచ్చి మరొకరిని రాకుండా చేయాలనేగా..." చడామడా చివాట్లేసి, వారంలో ఖాళీ చేయాలనే వార్నింగిచ్చేసి వెళ్ళిపోయాడు అక్కడ్నుంచి.

బాధతో పైకీ- క్రిందకీ చూసి ఒక నిర్ణయానికొచ్చేశాడు.

తాళంవేసి పెళ్ళాం – పిల్లలదగ్గరకి ఆ రోజే బయలుదేరాడు. అందరూ మొదట్లో కొద్దిగా కోపం చూపినా తరువాత వచ్చినందుకు అంతా సంతోషించారు.

"ఏమండీ కథ గానీ పడిందా... యిలా వచ్చారు" అందామనుకుని బాధ పెట్టినట్టవుతుందని అనలేదు వరలక్ష్మి

టేబుల్ మీద కొత్త పత్రికను చూడాలనిపించక పోయినా చూశాడు. వరలక్ష్మి వ్రాసిన కథ కనిపించింది. 'చదవద్దు' తనమకున్నాడు అక్కడెవరూ లేరు.

"ఏం వ్రాసిందో చదువు" మనసంది.

కథ చదివేశాడు ... భార్యాభర్త లిద్దరికీ పడదు. రచయిత కావాలనుకున్న భర్త రచనలు పడకపోవటమూ, ఏ వుద్దేశ్యమూ లేని భార్య రచయిత్రిగా గుర్తించబడటం, చివరికి యిద్దరి మధ్యా వున్న అసూయపు తెరలు తొలగిపోయి కలిసి రచనలు చేయటం. కథ ఒకరిదైతే, కథనం మరొకరిది అలా... అదీ సారాంశం. చాలా బాగా వ్రాసింది. పేజీలలాగే తిరగేస్తున్నాడు. 'నిరాశ' కథ క్రింద తన పేరుండడంతో ఆశ్చర్యపోయి చదివేశాడు.

తనా కథని వ్రాయనేలేదే అసలు. మరేమిటిది. తన పేరుగల మరో వ్యక్తి అయివుండచ్చుగా. ఈ లోపులో చివరి పేజీలో 'సవరణ' అని వుండి, 'దాని క్రింద నిరాశ కథారచయిత మందు రాంబాబు అని చదువుకో ప్రార్థన. అచ్చుపొరపాటుకు చింతిస్తున్నాం!'

–అంతవరకూ తన తెల్లచొక్కాలా మాసిపోయివున్న 'చావాలన్న కోరిక' మళ్ళీ మొదలైంది. ఇంతకంటే అవమానం మరొకటుంటుందా? ఛీ ఛీ వెధవ బతుకు... కాసేపు చీదరించుకున్నాడు.... కాసేపటికి అలమరలో రేడియో ప్రక్కగా వున్న నల్లని మందు పై తన దృష్టి పడింది. దాని క్రింద 'పాయిజన్' అన్నది చూడంగనే పరీక్షలో తప్పి సప్లిమెంటరీ వ్రాస్తున్న విద్యార్థిలా అయి బాటిల్ మొత్తం 'స్వాహా' చేశాడు.

'రుచి'కి అప్పారావు ఆశ్చర్యపోయాడు.

వరలక్ష్మి అప్పారావుని చూసి నవ్వాపుకోలేక పోయింది.... "అదేమిటండీ చంటి పిల్లాడిలా తేనెను త్రాగేస్తున్నారు" అంది.

"ఏమిటీ తే...నే..." అన్నాడు.

"అవును. మామూలు సీసాల్లో పోస్తే పిల్లలు కావాలని ఏడుస్తున్నారని కడిది ఆ సీసాలో పోశాను. దానిమీద బొమ్మల్ని చూసైనా భయపడి అడగరని."

ఈ సారి తన కోరిక తీరలేదు.

ఒకవేళ నిజంగా విషమే అయితే తనేమయ్యేవాడు, మూడు ప్రాణాలకి అన్యాయం చేసినవాడయ్యేవాడు. వరలక్ష్మికి యింకా తనింత పిరికివాడని, సిగ్గుమాలిన ప్రయత్నాలు చేశాడని తెలియదు ..తెలియకూడదు కూడా...

ఆత్మహత్య చేసుకోవాలన్న అప్పారావు కోరికే ఆత్మహత్య చేసుకుంది.

'నిరాశ' మనిషి అభివృద్ధికి అటంకమవుతుంది. నిజమే. కానీ, ఆశను పెంచుకుని ప్రయత్నం'లో ముందుకు సాగాలి! సత్యాన్ని గ్రహించాడు.

తన తప్పు తెలుసుకుని సిగ్గుపడ్డాడు.

ఎదురుగా నిలుచున్న వరలక్ష్మి కేసి ఆదోలా చూశాడు.

ఇద్దరూ ఒకటయ్యారు.

అదేం చిత్రమోగానీ వరలక్ష్మి భర్త మీద గౌరవంతో అతని పేరు పెట్టి వ్రాసిన వింత గొప్పకథైనా తిరిగొచ్చేయడం మొదలైంది...

ఇద్దరూ కలిసి 'పెన్ నేమ్' కోసం ఆలోచనల్లో పడ్డారు...